REGD. NO. M. 3152

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

29-5-53 శుక్రవారం

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 22 |
|---|---|---|

## ఉల్లంఘించుటకు క్రొత్తపరిస్థితు లేమిలేవు —డాక్టర్ పట్టాభి అభిప్రాయం

రాయలసీమ ప్రతినిధుల సమావేశానికి ఒక సందేశం పంపుతూ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు "ఈ ఒడంబడిక చేసుకొని ఇప్పటికి 15 సంవత్సరాలు దాటినప్పటికీ దానిని ఉల్లంఘించ తగినంతగా క్రొత్త పరిస్థితులేవి కలుగలేదని నేను చెప్పక తప్పదు. పరస్పరామోదంతో ఈ ఒడంబడికలోని నిబంధనలను మార్పు చేసుకో వచ్చునని కడపటి నిబంధనలో వుంది. ఏదైనా మార్పు అవసరమైతే దాని ప్రకారమే జరుగవలసి వుంటుంది." డాక్టర్ పట్టాభి ఈ ఒడంబడిక రూపొందుటకు ముఖ్య కారకుడని గమనించవలెను.

# బత్తెన రామకృష్ణారెడ్డిగారివద్ద వజ్రాలున్నవని బొంబయివారిని పిలిపించిన ఒక పెద్ద కుట్ర!

## బోగోలు సత్రంలో తుపాకి, తోటాలు, పారాయిసీసా పట్టుబడుట

## కారుతోగూడా ఏడుగురి అరెస్టు

( మా ప్రత్యేక విలేకరి )

24 తేది బోగోలు (బిట్రగుంట) లోని లోకల్ ఫండు సత్రంలో బసచేసియున్న ఏడుగురు బొంబాయి వర్తకులను అనుమానంతో స్థానిక పోలీసు ప్రశ్నించి బయటపడిన సమాచారాన్నిబట్టి, వారున్న గదిలో దొరికిన డబుల్ బారల్ తుపాకి, తోటాలు కత్తి రాలవల్లబట్టి, బ్రహ్మాండమైన ఆశ్చర్యకరమగు, ఒక కుట్ర బయటపడ్డట్లు తెలుస్తున్నది. దీనితో స్థానికంగా ముఖ్యులైన కొందరికి సంబంధముందని తెలియడం గమనించదగివుంది.

హరిదాస్, బాబూభాయ్ కాలేదాద్, జోసి ఫెర్నాండెజ్, వాసుదేవరావుపాయి కాశీయా నల్గురు బొంబాయివాసులని, దాసరి రాఘవయ్యతో కలసి బి. ఆర్. రెడ్డి, ఎం.ఎల్.ఏ. (బత్తెన రామకృష్ణారెడ్డి) తన్ను సోదరుడుగా సంబోధిస్తూ, తనవద్ద రూ 60,000 ల ఖరీదు చేసే వజ్రాలున్నాయని, వాటిని అమ్మిపెట్టవలసిందని తనకు వ్రాసిన పుత్తరాన్ని, తనకు చూపి, తిరుగా ఆ పుత్తరాన్ని రాఘవయ్యే తీసుకున్నాడని, దాన్నిబట్టి తాము వచ్చామని ఆ బొంబాయి వ్యక్తులు పోలీసుకు చెప్పారట.

విచారించగా, యీనలుగురు 18 తేది బొంబాయిలో బయలుదేరి, కడపకుచేరి, అక్కడనుండి కారులో 19 తేది రాత్రి 1 గంటకు నెల్లూరు వచ్చి, సేవనల్ లాడ్జి 11-వ నెంబరు రూములో బసచేశారని, రాఘవయ్యే సేవనల్ లాడ్జివారికి 21 రూపాయలు చెల్లించాడని, తరువాత మాకెల్లం అజంతాలో బసచేశారని, వీరు విరుమండి 24 ఉదయం బయలుదేరి బిట్రగుంట పోయి, సత్రములో జిల్లాబోర్డుసభ్యుడు, రామకృష్ణారెడ్డి స్నేహితుడు అయిన గాదిరాజు కాశీయ్యవున్న గదిలో దిగారని తెలుస్తున్నది. కాశీయ్య 23 రాత్రి బోగోలు పోయి, సత్రంలో రూము తీసుకొన్నాడట. కాశీయ్య తీసుకున్న పుడు రూములో వుండి తలుపుతీసి, కొంతసేపు వారితో వుండి, తర్వాత బయటపోయాడని, ఇంతలో సబ్ యిన్‌స్పెక్టర్ నరసింహారావు, వి.వి. కృష్ణయ్యగార్లతో ఆసత్రంవద్దకు కేకేలు విసయుంటూరాగా, వీరు నివసించారని, క్రొత్తవారుగావుండటంబట్టి వారిని అనుమానంతో విచారించగా పైవిషయం బయటపడిందని తెలుస్తున్నది.

వీరున్న గదిని సోదా చేయగా ఒక గోనెసంచిలో డబుల్ బారల్ తుపాకి, తోటాలు; కాశీయ్యవద్దలో ఒక పారాయిసీసా దొరికినట. బొంబాయికి చెందిన ఆ నలుగురిలో ఒక వ్యక్తివద్ద రూ 400 ల డబ్బు, వజ్రాల పరీక్షకు ఉపయోగించే అద్దాలు, వజ్రాలధరలపట్టి, బొంబాయి రైల్వేస్టేషను విక్టోరియా టెర్మినస్‌లో తీసుకున్న రైల్వేరిజర్వేషన్ కార్డు దొరికినట్లుగూడా తెలుస్తున్నది.

వెంటనే పై నలుగురు బొంబాయివ్యక్తులు, దాసరి రాఘవయ్య, గాదిరాజు కాశీయ్య, పమ్మయ్యను సబ్ ఇన్స్‌పెక్టర్ అరెస్టుచేసి, 25 తేది కావలి సబ్ మేజిస్ట్రేటుకోర్టులో హాజరు పరచగా, 15 రోజులు రిమాండు యివ్వబడిందని. రాఘవయ్య, బొంబాయివారు స్వంత పూచీపై జామీను యివ్వమని కోరగా, మేజిస్ట్రేటు నిరాకరిస్తూ, వారి బంధువుల పేర్లు, విలాసాలు తెలియజేస్తే తానే స్వయంగా టెలిగ్రాం యిచ్చి పిలిపించెదనని, వారి పూచీపైనే జామీనివ్వగలనని మేజిస్ట్రేటు చెప్పారని, కాని వారెవ్వరూ బంధువుల పేర్లు బయటపెట్టలేదని తెలుస్తున్నది.

వారు బొంబాయినుండి వచ్చిన కారు నెం. డి కె. 909 ని గూడా పోలీస్ స్వాధీనపరచుకున్నట్టు తెలుస్తున్నది.

26 తేది బిట్రగుంటకు జమీపంగా వుండే ... జరుగు ఆగ్రహారం వాస్తవ్యుడు, బత్తెన రామకృష్ణారెడ్డి స్నేహితుడు పుట్టంరెడ్డి ... రెడ్డి 20 వేల రూపాయలకు పూచీయిచ్చి, ... నిరుడు ... దర్యాప్తులో వుంది.

విచారించగా ... కారణమైన దాసరి రాఘవయ్య, బత్తెన రామకృష్ణారెడ్డి కోర్టు ధిక్కరణ నేరంలో మద్రాసు జైలులో వుండగా పరిచయమైనని, అప్పటినుంచి రామకృష్ణారెడ్డితో ఉంటూవస్తున్నాడని తెలుస్తున్నది. ఇతడు అనుమానాస్పదమైన పురాణా ... అని అనుమానిస్తున్నారు.

బొంబాయినుండి దిగిన నలుగురూ, వజ్రాల వ్యాపారస్థులుగా వుండరని, 60 వేల రూపాయల వజ్రాలు కొనటానికి రు 400 లు

● 6-వ పేజీ చూడు

**గోకులమహల్**

26, దేవరాజు మొదలివీధి.
ప. టి. మద్రాసు.

భోజనము—
స్నానము—
గదులు—
ఇంకా మీకు కావలసిన సౌకర్యములన్నీ అమర్చ బడినవి.
ఆంధ్రపేర్పాటు—
నెల్లూరుఫక్కి—
రండి. ఆదరించండి.
వినాడు.
సోమారెడ్డి సుందరరామరెడ్డి.

**ఇంకా ధర తగ్గింపు**

వరి పంటకు అవసరమైన ఎముకల పొడి - ఎముకల జవకు ధర చాల తగ్గించావం — యిది వరిపైర్లకు భలే సహాయకారి.

ఎముకల పొడికి
ఎముకల జవకు

| | ఎముకల పొడి | | ఎముకల జవ | |
|---|---|---|---|---|
| పాత ధర | 224 పౌ॥ రు | ~~25-0-0~~ | 112 పౌ॥ పాతధర | ~~12-0-0~~ |
| ఇప్పుడుదర | ,, | 24-8-0 | తగ్గింపు ధర | 11-0-0 |

వరా:- ఒకసారి ఒకటన టన్ను రు 240/-.
3 టన్నులువరకు కొనేవారికి టన్ను 1-కి రు 245/- లు లెక్కనను, 3 టన్నులు అంతకు మించి కొనువారికి ...నను యివ్వబడును. ఈ ధరలకు నెల్లూరు స్టోణహవుస్‌పేట మా డిపోలో గూడా అమ్మబడును.

దీ ఆంధ్ర బోన్‌మీల్ ఫర్టిలైజర్ కంపెని - కొడవలూరు R. S. (పోస్టు) ఆఫీసు: నవాబుపేట - నెల్లూరు

# నేటి రష్యా

'ఎగుడు దిగుడు' లేని 'హెచ్చుతగ్గులు' లేని దేశం అని నిరంతరం ప్రచారం గావించబడుచున్న సోవియట్ రష్యాకు నాటి పత్రికా రచయితలతో కలిసివెళ్లాను. మేము మాస్కోలో కల్లా సుందరమైన నేషనల్ హోటలల్లో విడిది చేశాము.

సోవియట్ రష్యాలో రక్షణ (సెక్యూరిటీ) విషయాలు హింసాత్మకంగా వున్నాయని మాస్కోలోని అమెరికన్ పౌరులు అనటం గుర్తించాను. చాలాకాలంగా సెక్యూరిటీ వాస్తవమైన యినుపతెరగా వుంది. ఏ తప్పిదం చేయకుండా యీ మానవిని హద్దును తొలగించు కొనుటకు ప్రయత్నించడం క్రెమ్లిను గోడలను రాళ్లపద్దతో బద్దలుచేయడంలాంటిదే.

ఉదాహరణకు— మాతోవున్న మాస్కో వచ్చిన ప్రభుత్వపు గైడ్‌ని వాతావరణ స్థితిని గూర్చి విచారించగా అతడు దానికి బదులు చెప్పక వీరో ప్రాఫెస్ నిర్మిత అభ్యంతరకరమైన విషయాలను వివరించడం మొదలెట్టాడు. కాని గైడ్ తరువాత ఆ ప్రశ్నకు తాను జవాబివ్వలేనని ఆ విషయం ప్రభుత్వం తెలిపిన ప్రకటనల్లో లేదని అడిగి తెలుసుకోమని చెప్పాడు.

రష్యన్లు ఎప్పుడూ విదేశీయులపట్ల అనుమానిస్తూ వుంటారు. ఇటీవల గావింపబడిన అమెరికా వ్యతిరేకోద్యమంవల్ల, ప్రజల్లోని యుద్ధభీతితోను యీ అనుమానం వృద్ధిపరచబడ్డది. మాస్కోలో సంపూర్ణంగా ఏకాంత వాస జీవితం గడిపే వారిలో కల్లా విదేశీ రాయబారులే ముఖ్యులు. వారికి లభించే వార్తలకాధారం ఒక్క మాస్కో రేడియో, ప్రావదా పత్రిక తప్ప వేరేమిలేదు. వారు మాస్కో నగరానికి 25 మైళ్ళు దాటి వెళ్లకూడదు. ఏదైనా కొన్ని నగరాలు అందు


# అంతులేని నిర్బంధాలు: ఆకాశాన్నంటే వస్తువుల ధరలు!

> రష్యాప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని కొందరు అమెరికన్ పత్రికారచయితలు ఆ దేశంలో ఏప్రెల్‌లో పర్యటించి వచ్చారు. అబృందంలో ఒకరైన జేమామాల్విన్ అచ్చటి యదార్థ పరిస్థితులను గూర్చి వెలిబుచ్చిన అభిప్రాయాలను సంక్షిప్తంగా యిచ్చట యిస్తున్నాము. మాల్విన్ యీఅభిప్రాయాలు సెన్సారు గానివని గమనించవలెను.
>
> —సం. జ. రై.

తాము పోకుండా కొన్ని నగరాలు నిషేధించబడినాయి. ఒక్కరోజులో అవి తొలగిపోవు.

విదేశీయులతో ఎవరికైనా సోవియట్ పౌరుడు ఎక్కువ మిత్రత్వం పెంచుకోవడం మంచిదికాదనే భావం వ్యాప్తమై ముందురాత్రే అమార్గంగా ఎచ్చటనైనా మందు గనుక పారిపెట్టబడినట్లు తెలిసి వచ్చింది.

ధరవరాలు గాని, కర్మాగారాలుగాని గుర్తించి

## ఏకాంతజీవితం గడిపే విదేశీరాయబారులు!

పీల్లేదు. వారు పదిహేను మైళ్లు దాటి వెళ్లకూడదు. వారికైనా పోలీసు రక్షణ ఎల్లప్పుడూ వుండితీరుతుంది. సోవియట్ ప్రభుత్వంకాలన్నింటిలోను విదేశీయులతో చెలిమి నిషేధించబడడంగాని, క్రమబద్ధం చేయబడడం జరుగుతూవుంది. యీ విషయం బుజువు కరచుకొందుకు శ్రోతాలు రష్యనుభావ. మాట్లాడే విదేశీయుణ్ణి వెంటబెట్టుకొని మాస్కోనగరాన్ని చుట్టివచ్చేందుకు వెళ్లాను. అప్పుడే సాధారణ దుస్తులను ధరించిన యిద్దరు గూఢచారులు మా వెంట బడ్డారు.

### కెమరాలపై నిషేధం

ఫోటోలు తీయటానికి కెమరాలుధరించి రెడ్‌స్క్వేర్ కు వెళ్లగా అచ్చట నందరనోళ్ల

బేంకుల తోడ్పాటు ఎక్కడనో గద్దెకోటకు వున్నాయి. మాస్కోలోకల్లా పెద్దప్రభుత్వమైన స్టాలిన్ ఆటోమొబైల్ ఫేక్టరీముందునైనా ఎట్టి పైకావోస్టుకూడాలేదు.

కొనచ్చట యుండిన ఏ దుకాణాలలో పోలీసు రాజ్యంలో నివసించడమెలాగో తెలిసింది.

### చుక్కలంటే ధరలు

మాస్కోనగరంలో కేంద్రమార్కెటు చాలా ఎక్కువ ప్రదేశం ఆక్రమించియుంది. కేవలం సామాను కంపెనీలకంగా ఉత్పత్తి వాటాలతో చాలా తిరుగుతూ వుంటాయి. ప్రతి గుర్తింపు పెట్టిన వాపోవడాలు చేసుకొంటారు. ప్రభుత్వపు కోటాలు చెల్లించగా మిగిలిన రైతుల వ్యవసాయ వస్తువులు, కొంతవరకు ఆహార పదార్థాలు యీ మార్కెటులో విక్రయానికి వస్తాయి. వాటికి అంటోలు ధరలుంటాయి. పిటికెడు కాంట్రే నమ్మకరం సాయుడుగా వుంటుంది.

రష్యాలో ఆహారానికి అధికమూల్యం చెల్లించాల్సిందే! పచ్చిమిరపకాయలు, గాజేరీ, పుల్లగడ్డలు యివే ముఖ్యమైన కూరగాయలు. యిచ్చటి ఆహార పదార్థాలధరలు విదేశీయులకు వింతగా కనిపిస్తాయి. రూబుల్ రేటు విపరీతంగా తక్కువ ఉంది. ఒక రొట్టెకు రు 2 లు పైచిలుకుపుంది. ఎర్రి ఆరంజీకంటు ఒకదాని ఖరీదు రు 8-8.0 లు. కెల్లోగ్ కైలాకు రు 4.8.0 లు. ఉదయమునుంచి ఆహార కొలువుకు వచ్చేవారికి నిలబడుకొని యుంటారు. ధరలు చుక్కలంటుతున్న స్వటికీ సామాన్యులు తినే ఆహార కొలతలు ఖాళీ అయిపోతాయి.

ఒక కారువాడికి వాగానికీ నెలకు రు. 75.0.0 లనుండి రు 1130-0.0 ల వరకుంటాయి. టాక్సీ డ్రైవర్లు ఎక్కువ సంపాదిస్తున్నారు. కాలేజీ కొందరు రు 6700 ల వరకు సంపాదిస్తారు. యింతపెద్ద జీతాలు ఫాక్టరీ డైరక్టరులకు మాత్రమే వుంటాయి. యింతవిపరీతమైన జీతాలున్నప్పటికీ సామాన్యుల జీవితంలో తేడా లేదు.

● 9 వ పేజీలో

## విదేశీయులమిత్రత్వాన్నిగూడా నోచుకోని రష్యా పౌరులు!

ఇంటలోవుండే విదేశీయులెవరైనా వారిని చూడటానికి వెళ్ళవలిస్తే అచ్చట వసతి పౌరుల్లోలు లేవని సోవియట్ అధికారులు చెప్తూ వున్నందున అదికూడా సాధ్యంకావటంలేదు.

ఒక విదేశీ రాయబారి వాల్టాడి ప్రాంతాన్ని చూచేందుకు ఎన్నో కూడ్ల ప్రయత్నించాడని, కాని ప్రతిసారి స్త్రీ వసతి లభించలేదని చెప్తూ వుండేవాడని కూడ అదిరా తని సాధ్యం కాలేకపోయిందని ఆతను నాతో చెప్పాడు. ఎచ్చటనైనా పగలే ప్రయాణం సాగించాలి. అదివరకు విదేశీయుంగ కార్యాలయానికి 48 గంటలు ముందుగా తెలపాలని, అచ్చటకు వెళ్లేందుకు సిలులేని విధంగా రైళ్లు, విమానాలు, టూరిస్టు, నివాసవసతులు లేవని ఎప్పుడూ సాకులు చెప్తూవుంటారనికూడా అతడు నాతో చెప్పాడు.

అరవయ్యో సంవత్సరం పైనవుండి వెళ్లేందుకు కనుగుణ్యంగా జీవించాలంటే రష్యన్లు ఎక్కువగా మాట్లాడకూడదట. అరిష్ట గావింపబడ

మైంది. విదేశీయులుగాని రష్యనులుగాని కెమరాలు తీసువెంటతీసుకెళ్లడ నిషేధించబడింది.

సోవియట్ అధికారులు మురుగుదింపిన వల్లటి కాడలలో వాతావెల్లు సంచారంచేస్తారు. ప్రపంచంలోకల్లా ఎక్కువగా బంకోలస్తు చేయబడే పత్రికలు మాస్కో పౌరుల్లో ప్రవేశమూలోని అర్బట్ ప్రాంతం. యిచ్చటకే కాపలాలో కాని వెళ్లగలుగుతుంటారు. సోవియట్ సమాజంలో గొప్ప అధికారులంతా యీఅర్బట్‌లో నివసిస్తున్నారు. వారిగృహాల చెప్పుడూ పోలీసులు - గూఢచారులు సాయుధులై కాపలా కాస్తున్నారు. యీ ప్రదేశానికి అధికారుల కారులతప్ప యింకెవరూ ప్రవేశించదానికి వీల్లేదు.

స్టాలిన్ అంత్యక్రియలు సందర్భంలో విపరీతమైన రక్షణచర్యలు తీసుకోబడ్డాయి. మాస్కోలో కొన్నివాగాలు ఖాళీగా చేయించారు. స్టాలిన్ శవాన్ని వుగ్రతరంగా తీసుక వెళ్లవలసిన మార్గాన్ని ఎవ్వరిని ప్రవేశింపనీయలేదు. ప్రత్యేకి అనుమతి పొందినవారికే వెళ్లగలిగారు అంతిమ


**సిమెంటు రేకులు**

మా వద్ద ఎల్లప్పుడు దొరకును

మారడుగు పెంచలయ్యశెట్టి & బ్రదర్సు

సంతపేట — నెల్లూరు



పాత్రుడుగారి **బాల సంజీవిని** Regd.,)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నెం 85354 ను.

బ్రాంచి:- 7, పారంకనాటి వీధి కూరుస్తరీధి - కుంభకోణము.

☞ అన్ని మందుల షాపులలోను దొరుకును





శాస్త్రీయమైన

**భృంగామలకతైలం**

కల్పాశ్రమము — నెల్లూరు.

# ఢిల్లీదృష్టిలో ఆంధ్రనాయకత్వం చెల్లనికాసా?

ఆంధ్రులింకా కేంద్రంలో నెలకొనలేకపోవడం ఒక విచారకరమైన విషయమవుతుంది.

పాతిక వదలి యిటీవల సంఘటనలను చూస్తున్నా, యిది మనకు విశదమవుతుంది.

మొదట్లో మద్రాసు ఆంధ్రులదన్నాము. ఆ ప్రత్యేక రాష్ట్రాన్ని విభజించమన్నాము. ఆపిదప ఆ నగరాన్ని ప్రత్యేక కమీషనర్ రాష్ట్రం చేయమన్నాము. కడకు ఏదీలేక, అన్నిట్లో ఓడిపోయాము. మనం ఓర్చుకున్నాము.

అట్లాకే మన ఆంధ్ర కాంగ్రెస్ సంఘం విధాన కమిటీలో అధికారసభ్యులను నియమించమని కోరింది. అధికారపక్షపు తెలుగు మంత్రులను రాజీనామా యివ్వమన్నది. అదీ సాధ్యపడకపోగా, రాజగోపాలాచారి ప్రకటనమీద విశ్వాసముంచి సంతృప్తిపడ్డాం.

ఇది చాలదన్నట్టుగా నిన్న మొన్న మరో దెబ్బ తగిలింది. మనం ఎంతగానో ఆందోళనచేసిన, ఎంతగానో ఆశించిన బళ్లారి [illegible]పోయింది.

ఈవిధంగా ఆంధ్రులు కోరడం, [illegible] భంగాన్ని కల్పించడం పరిపాటైపోయింది.

ఆంధ్రులు ఆగ్రహావేశాలకు ఎంత లొంగిపోయే స్వభావులో, అణగిపోవడంలో కూడా అంత లోకప్రసిద్ధులని పై సాదృశ్యాలు చాటుతున్నా యనుకుంటాను.

కాని ఆంధ్రులకు తరుచుగా యింత అన్యాయం జరగడానికి కారణమేమిటో ఆశ్చర్యంగావుంది.

ఇండియా వైస్ ప్రెసిడెంటు ఆంధ్రుడు. కేంద్రలేబర్ మంత్రి ఆంధ్రుడు. ప్లానింగు కమిషన్ సభ్యురాలు ఆంధ్రమహిళ. పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆంధ్రుడు. ఒక రాష్ట్రానికి గవర్నరు ఆంధ్రుడు. కేంద్రప్రభుత్వంలో పలుకుబడిగల ఆంధ్రులు యింతమందివున్నారు. ఇక అఖిలభారత కాంగ్రెస్ సంఘాన్ని తీసుకుంటే మన ప్రదేశ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి గారు హైకమాండులో వున్నారు. ఆయన పలుకుబడి అధ్యక్షునిమీద అనంతమని వినికిడి. అణగిమణగివుండని, స్వతంత్రంగా వ్యవహరించే తత్వంగల, అసలు యిప్పుడు పార్టీలో లేనివారుగా, ప్రకాశంగారిని తీసివేసి కూడా, నెహ్రూకు విశ్వాసపాత్రుడైన శ్రీ సంజీవరెడ్డి, ప్రభుత్వంలోగల అంతమంది ఆంధ్ర నాయకుల పలుకుబడి ఏమైనట్టు? నెహ్రూ విధానాన్ని విశేషంగా విమర్శించే హైదరాబాదు శ్రీ [illegible] మాటకున్న విలువ, నెహ్రూని అనుసరించేవారైన మన నాయకులకు లేకపోయిందా?

ఇంతకూ కారణం మన ఆంధ్రనాయకత్వం ఢిల్లీ దృష్టిలో, చెల్లనికాసుగా వుండడమేనా?

ఏమైనా యిలాంటి పరిస్థితి మనకెప్పుడూ నష్టదాయకమే! ఆంధ్రరాష్ట్రంపట్ల ఢిల్లీ యీ అనాదరణకు కారణమేమిటో మన నాయకులు అన్వేషించదగివుంటుంది.

*

మంత్రివర్గంలో స్థానమంటే, మంత్రివర్గానికి నాయకత్వమే మరింత గౌరవప్రదమైనదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు సంజీవరెడ్డిగారు తలచినారు.

ఈ అభిప్రాయం వెలిబుచ్చుటకు సందర్భం ఒక మద్రాసు విలేకరి కల్పించాడు. ప్రకాశంగారికి, ఈ మధ్య ఒకటిరెండు [illegible] పత్రికలలో ప్రచురింపబడ్డ వార్తను అతను ప్రస్తావించగా, ప్రకాశంగారికి మంత్రివర్గంలో స్థానమివ్వబడదని తాను చెప్పలేదని, ఆంధ్రులో ప్రకాశంగారికి సముచితస్థానం వుండదగదని తా నన్నానని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

సంజీవరెడ్డిగారి యీ అభిప్రాయం రాజకీయజ్ఞులకు కొంత ఆలోచనను కలుగజేసింది.

సాధారణంగా రాజకీయనాయకులు తమ అభిప్రాయాలను ముందు బహిర్గతం చేయకుండా, మరోకరూపంలో, తగిన సందర్భంలో బయటపెట్టడం అలవాటు. వారు చెప్పింది జరిగితే, తాను యింతకు క్రితమే చెప్పానుగదా అని తన వాదానికి, తన వైఖరికి దానివల్ల బలం చేకూర్చుకోవడం పరిపాటి.

శ్రీ సంజీవరెడ్డి గారి యీ ప్రకటనలో కూడా అలాంటి ధ్వనివుందని కావచ్చును. రేపు ఆంధ్ర రాష్ట్రంలో యేర్పడబోయే

● తరువాత 7-వ పేజీలో

## ఇష్టాగోష్ఠి

'శ్రీ రా...'

## పంచాయితీ యెన్నికలు

[5వ పేజీతరువాయి]

### సిద్ధిపురం


గ్రామములో పెద్ద అభ్యర్థులులేరు. వెంకన్న, బల్లన్న, పెంచలన్నలు ఎర్రజెండా ఎత్తగా, [illegible], పదిమందిచేత నామినేషన్లు వేయించి, చివరకు విరమించుకొని విజయం కాంగ్రెసువారికి వదిలిపెట్టారు.

22 తేది జరిగిన యెన్నికలలో చిన్నారెడ్డి కొండారెడ్డి గారు అధ్యక్షులుగా, కొండ్రెడ్డి చంద్రశేఖరరెడ్డి, [illegible] ఈశ్వరయ్య, కంటే పల్లి శ్రీరాములు [illegible] ఆదెయ్య, కంటా వర సయ్య, ఇద్దరు అభ్యర్థులు గారలు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. —టి. వి.

* * *

### ఇనమడుగు

రాదాపు ఇరవైసంవత్సరాలపాటు అధ్యక్షులుగా వుండిన '[illegible]' అన్నారెడ్డి బలరామరెడ్డిగారు విరమించుకున్నారు. 20 తేది జరిగిన ఎన్నికలలో శ్రీ దువ్వూరు జానకిరామరెడ్డిగారు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. సభ్యులుగా [illegible] రెడ్డి, పాళెం నారయ్య, [illegible] సుబ్బరామిరెడ్డి, కొంగల వెంకయ్య, కోడి రామయ్య, పొల్లా కోటయ్య, [illegible] రాఘవయ్యగారలు ఎన్నుకోబడ్డారు. —టి. వి.




Edited, Printed and Published by N. Sree Rama Murthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.